


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 7 డిసెంబర్ 2024 15 పేజీలు


# పశు వైద్యం ప్రశ్నార్థకం..!

- వెటర్నరీ సబ్ సెంటర్లకు ఒక్కపూటనే పనివేళలు
- సమయం 12 దాటితే కేంద్రాలకు తాళాలు
- పట్టించుకోని అధికారులు



**సూర్య జగిత్యాల**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలు ప్రతి రోజు ఒక్క పూటనే పనిచేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్నం 12 దాటితే కేంద్రాలకు తాళాలు పడుతున్నాయి. ఆ తర్వాత పశువులను చికిత్స నిమిత్తం కేంద్రాలకు తీసుకొచ్చే రైతులకు తాళాలు దర్శనమిస్తూ జిల్లాలో ప్రశువైద్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. తప్పనిసరి పరిస్థితుల్లో పశువులకు వైద్యం చేపించాలంటే పశువైద్య సిబ్బందిని బ్రతిమిలాడి "ప్రైవేటు" వైద్యం చేపించవలసి వస్తుందని పలువురు పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో పశు వైద్య ఉపకేంద్రాలు 45, పివిసిలు 31, ఏ వి హెచ్ లు రెండు ఉండగా అటెండర్లు 13, డాక్టర్లు 9, వీఎ పోస్టులు రెండు, ఎల్ ఎస్ ఎల్ పోస్టులు 18, ఖాళీలు ఉన్నాయి. ఆయా కేంద్రాల్లో పని చేసే వారందరూ తప్పనిసరిగా ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాల్లో అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించాలి. అయితే వెటర్నరీ శాఖలో వివిధ హొదాల్లో ఉన్న ఉద్యోగుల్లో చాలామంది మధ్యాహ్నం 12 గంటల లోపే కేంద్రాలలో ఉంటూ మిగతా సమయంలో తమ "ప్రైవేట్" పనులు చక్కబెట్టుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పశువులకు వ్యాక్సిన్లు వేసే సమయాల్లో మాత్రం ఉన్నతాధికారుల దృష్టిలో పడకుండా కేంద్రాలను అంటిపెట్టుకొని ఉంటున్నారు. పశు వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో గేదెలు, ఆవులు, గొర్రెలు ఆకస్మికంగా జబ్బు పడితే ప్రాణాలు వదలాల్సిన దారుణమైన పరిస్థితులు జిల్లాలో నెలకొన్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండటం వల్ల కూడా సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా పరిస్థితి తయారయింది. 2లో

సమగ్ర ఇంటింటి సర్వే సమాచార

## నమోదు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య,రాయికల్**

సమగ్ర ఇంటింటి సర్వే సమాచార నమోదు (డాటా ఎంట్రీ) వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు.రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలిం చారు.అనంతరం వార్డుల వారీగా సమాచారాన్ని పకడ్బందీగా, ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు.అలాగే వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే,జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి ఈ శుక్రవారం లోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటా మని,డాటా ఎంట్రీ పట్ల అధికారులు అంకితభావంతో (మిగతా 2లో)



# పేదలకు సేవ చేసి వైద్య వృత్తికి వన్నె తేవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తికి వన్నె తీసుకురావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో నిర్వహి ంచిన వైట్ కోట్ క్రిమోనీ వేడు కలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వె ద్య విద్యార్థి జీవితంలో ఈరోజు ఎంతో ప్రత్యేకమైన రోజని,తోటి విద్యార్థుల కేరింతలు నడుమ (మిగతా 2లో)

# పోలీసుశాఖలో హొంగార్డుల సేవలు కీలకం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల** 2లో



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన

# పరిష్కారం అయ్యేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- కోర్టులలో ఆధారాలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి
- పెండింగ్ కేసుల స్థితిగతుల పై వారం రోజులలో నివేదిక అందించాలి
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నియంత్రణపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరే ట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ నియంత్రణ పై ఎస్పి అఖిల్ మహజన్ తో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ , ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రస్తుత స్థితి గతుల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, షెడ్యూ ల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబ్ శాఖల పరిధిలోని హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, స్టడీ సర్కిల్, (మిగతా 2లో)

# పశు వైద్యం ప్రశ్నార్థకం....!

**సర్వేలకు వెళితే సెంటర్లు బంద్**

జిల్లాలోని ఆయా పశువైద్యశాలలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వం అప్పగించే సర్వేలకు వెళ్తే ఇదే అదనుగా భావించి కేంద్రాలు మూసివేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులకు కూడా తాము సర్వేలో ఉన్నట్లు నమ్మబలికి తమ కార్యకలాపాలు చక్కబెట్టుకుంటూ పాడి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పశు వైద్యం కోసం సిబ్బందిని గట్టిగా ఒత్తిడి తీసుకువస్తే తమ వద్ద ఫలానా మందు లేదు మీరే తెచ్చుకోవాలని తప్పించుకుంటున్నట్లు సమాచారం. అయితే సర్వేల సమయంలోనే కాకుండా మిగతా అన్ని రోజుల్లో కూడా పశు వైద్య సిబ్బంది మొక్కుబడిగా విధులు నిర్వహిస్తుంటారని గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది. గ్రామాల్లో అసలు పశు వైద్య సిబ్బంది పనివేళలు తెలియని పరిస్థితి కొనసాగుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాల్సిందే**

**- మనోహర్, జిల్లా పశువైద్యాధికారి**

సిబ్బంది కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి.

ప్రస్తుతం పశు గణన కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రాలకు సరిపడా సిబ్బంది లేకపోవడం వల్ల కొంత వరకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

# పేదలకు సేవ చేసి వైద్య వృత్తికి వన్నె తేవాలి

(మొదటి పేజి తరువాయి)

నేడు వైట్ కోట్ అందుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎన్నో ఏళ్లుగా వైద్య వృత్తిని చేపట్టాలని కలలుగని నేడు వైట్ క్రిమోని వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థి జీవితం మళ్లి రాదన్న ఆది శ్రీనివాస్,కష్టం అయినా ఇష్టపడి చదువుతూ ముందుకు పోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యకు ప్రోత్సాహం అందించేందుకు ఇటీవల నూతనంగా మెడికల్ కాలేజ్ లను ప్రారంభించడం జరిగిందని చెప్పారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 16 నూతన నర్సింగ్ కళాశాలను ప్రారంభించడం జరిగిందని,240 పైచిలుకు అంబులెన్స్ లు ప్రజా ఆరోగ్యం కోసం అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రతి పేదవాడికి అందాలని సంకల్పంతో ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని వెల్లడించారు. ప్రజారోగ్యం రాబోవు రోజుల్లో వైద్య విద్యార్థుల చేతుల్లో ఉండనుందని,గొప్పగా పనిచేస్తూ వైద్య వృత్తికే ఒక పేరు తెచ్చే విధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.వైద్య కళాశాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరిండెంట్ లక్ష్మీనారాయణ,కళాశాల ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం

## - జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కొనియాడారు.62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా ఎస్పీ సాయుధ హోంగార్డు ప్లాటూన్ల న గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కవాతు పరిశీలించారుఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులు అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , తమిళనాడు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, హోంగార్డుల సంక్షేమాన్ని,ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. . హోంగార్డ్స్ వారి కుటుంబాలపై దృష్టి సారించి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత స్థాయిలో ఆఫీసర్లుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు రమేష్ , మధుకర్, పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు చర్యలు

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 30 నాటికి పెండింగ్ ఉన్న మొత్తం 30 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదయ్యాయని, వీటిపై కేసుల వారిగా వారం రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 2016 నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల జిల్లాలో మొత్తం 8 మర్డర్లు, 4 రేప్ కేసులు, 486 అట్రాసిటీ మొత్తం 498 ఎస్సీ , ఎస్టీ కేసుల ఫిర్యాదులు రాగా 5 కోట్ల 64 లక్షల 11 వేల 250 రూపాయల పరిహారం మంజూరు చేశామని, మరో కోటి రూపాయల 76 లక్షల 37 వేల 500 పరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులలో సంబంధిత నేరస్తులకు శిక్ష పడే విధంగా ఆధారాలను సమర్పించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగే విధంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని కలెక్టర్ కోరారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట ఉపేందర్ రెడ్డి,రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడి ఎస్సి కార్పొరేషన్ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము బాలయ్య, అజ్మీర తిరుపతి, మెట్ట దేవానంద్, కొత్తపల్లి సుధాకర్, పాసుల బాలరాజ్, ఎన్జీవో సభ్యులు ఆలువల ఈశ్వర్, దప్పుల అశోక్, సిరిగిరి రామచందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే సమాచార నమోదు వెంటనే పూర్తి చేయాలి.

(మొదటి పేజి తరువాయి)

పనిచేయాలని సూచించారు.వీరి వెంట తహసిల్దార్ ఎమ్ఎ ఖయ్యుం, ఎంపీఓ సుష్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం వివి ప్యాడ్ గోదాం ను తనిఖీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జిల్లా కేంద్రంలో గల ఈవీఎం వివి ప్యాడ్ గోదాం ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేసారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలతో శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ధరూర్ క్యాంపు లోని ఈవీఎం వివి ప్యాడ్ గోదాం ను తనిఖీ చేసినారు. కార్యక్రమంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు, అదనపు కలెక్టర్ బిఎస్ లత, అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు సలహాలు సూచనలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమానుపూర్ మండలంలోని పెంచికలపేట గ్రామం లో ఉద్యాన శాఖ అధికారి ఏ.జ్యోతి, అనవేన పోచాలు, లింగాల పర్వతాలు ఆయిల్ పామ్ క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయిల్ పామ్ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. పెంచికలపేట గ్రామంలోని రైతు క్షేత్రంలో డెమో ద్వారా వివరించడం జరిగింది. మొక్కలు నాటిన తర్వాత 15-18 నెలలకి ఆయిల్ పామ్ మొక్కలు పుష్పించడం జరుగుతుందని, ఈ విధంగా మొక్క మొదలు భాగంలో ఆడ, మగ పుష్పాలు వచ్చిన వెంటనే తగిన పరికరాలను ఉపయోగించి తొలగించాలని, ఈ విధంగా పుష్పాలను తొలగించడాన్ని అబ్లేషన్ పద్ధతి అంటారని అన్నారు. ఆయిల్ పామ్ ఒక ఎకరానికి 57 మొక్కల చొప్పున ఒక్కో మొక్క కి 20 రూపాయల చొప్పున రూ.1140 డిడి చెల్లించాల్సి ఉంటుందని, వరి కోతల అనంతరం యాసంగిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవాలని, మొక్కలు పెట్టిన తర్వాత మొక్కలకు దగ్గరగా దున్న రాదని, ఆకులను కోయరాదు తగిన మోతాదులో ఎరువులను ప్రతి మూడు నెలలకు ఒకసారి వేయాల్సి ఉంటుందని, మొక్క చుట్టూ ఎల్లప్పుడూ తేమగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంతర్ పంట లో భాగంగా మొక్క మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో మిర్చి, పత్తి ,వేరుశనగ, పసుపు మరియు కూరగాయలు వంటి అంతర్ పంటలు వేసి అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. మొక్కలకు బిందు సేద్య పరికరాల ద్వారా నీరు అందించాలని, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఓసి 80 శాతం డ్రిప్ పరికరాలు రాయితీ పై అందజేయడం జరుగుతుందని తెలిపారు. తోటల యాజమాన్య ఖర్చులకోసం ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుత టన్ను ధర రూ.20000 వరకు ఉందని, ఒకసారిగా మొక్కలు నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీతం, రాజు, అనవేన మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ లో శుక్రవారం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు పాక సతీష్, వేల్పుల రత్నం, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, బిజెపి నాయకులు గంగి శెట్టి రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆయన చూపిన బాటలో యావత్ యువత, ప్రజలు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, ప్రజా సంఘాల నాయకులు ప్రభాకర్, పాక సతీష్, తిప్పారపు సంపత్, కాజీపేట శ్రీనివాస్, జయన్న పౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, బొరగాల సారయ్య, వేణు,



విజయ్, రాజు, శ్రీధర్, మిడిదొడ్డి రాజు, కొలిపాక శంకర్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, మంద రాజు, పోలాడి రామారావు, ప్రజా కవి నాగుల సత్య%శీ% గౌడ్, మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం, తునికి వసంత్, సంజీవ రావు, సంజీవ్ రెడ్డి, సంధ్యల వెంకన్న, వేల్పుల ప్రభాకర్, సమ్మయ్య, సంజీవ్, పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్, బస్టాండ్ లో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు ఆవరణలో....**

హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏపిపి రాం ఉపేందర్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**

ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను మహారాణులను చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి పేరుతో పథకానికి ప్రజా పభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నూతన యూనిట్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను మహారాణులను చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి పేరుతో పథకానికి ప్రజా పభుత్వం శ్రీకారం చుట్టిందిఅని మన రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆడబిడ్డలు ఒక ప్రభల శక్తి సంఘటితమై ఉన్నారుఅని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమై ఉన్న ఈ



సంఘాలకు పునరుజ్జీవం పోయడమే ఈ పథకం ఉద్దేశ్యం అని అన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలురకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలు ప్రోత్సహించి సఘాలలో ఉన్న సంభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిల భద్రతా కోణంలో సంఘాలను బలోపేతం చేయడం లక్ష్యం అన్నారు. వచ్చే 5 సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో 7 వేల 959 స్వశక్తి సంఘాలకు 533 కోట్ల 83 లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2 వేయిల 729 సంఘాలకు రూ. 346 కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందిని తెలిపారు. మహిళా తల్లులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టె ప్రభాకర్, నూతనంగా నియమితులు అయినా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్‌లు నాగుల శంకర్, మర్రికృష్ణ, ఏపీఎం రజిత, మహిళా సంఘాల నాయకురాళ్లు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మాపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టింది మీ ప్రభుత్వం

### - జలగం ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ టోనీ మాట్లాడుతూ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన మాటలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,గత మీ ప్రభుత్వ హయాంలో ప్రజా సొమ్మును దోచుకుని మీ రాజకీయాలు ఎలా చేశారు అందరికీ తెలుసు అని,ఇప్పుడు దోచుకోవడానికి వీలు లేక సోయి తప్పి ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,మీ హయాంలో ఇక్కడి ప్రాంతం దోపిడి అయింది కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కృషి చేస్తున్నాడని,వందల కొద్ది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని తోట ఆగయ్య అనడం



సిగ్గుచేటు, రేపు కేసీఆర్ నగర్‌కు మీ నాయకత్వాన్ని తీసుకొని రండి ప్రజా క్షేత్రంలో నిరూపిస్తాం, మీ ప్రభుత్వంలో నిజమైన అర్హులను గుర్తించక పోగా గుర్తించిన అర్హుల దగ్గర మీ నాయకులు లక్షల్లో డబ్బు తీసుకుంది వాస్తవం కాదా,ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మాపై పదల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టింది మీ ప్రభుత్వం, గతంలో మీరు చేసిన తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్టులు అనడం విడ్డూరంగా ఉంది, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రతిపక్షంగా మీకు గౌరవం ఉంటుంది,మరోసారి కాంగ్రెస్ నాయకత్వం పై, నాయకులపై అవాకులు చవాకులు సహించేది లేదు అంటూ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం రాజశేఖర్,మిరాల శ్రీనివాస్ యాదవ్, ఎండి హమీద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుఎగుర్ల ప్రశాంత్, మానవ హక్కుల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుగ్గిల భరత్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కడం నిరంకుశ పాలనకు నిదర్శనం

### - బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య

**సూర్య చందుర్తి**



ఓవైపు ప్రజా పాలన పేరుతో విజయోత్సవాలు ప్రచారం చేసుకుంటూ మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన మాత్రం అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తుందని బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం బి.ఆర్.ఎస్. కార్యక ర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడానికి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సైతం నివ్వరా పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కడం ముమ్మాటికి నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుట వద్దామని వాపోయారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రజా సంక్షేమం సుపరిపాలన పట్ల శ్రద్ధ పెట్టాలి కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడంపైనే ప్రత్యేక దృష్టి సారించిందని విమర్శించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని హితువు పలికారు. అదుపులోకి తీసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్చేసారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెగ్గర్ల రమేష్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య తంగళ్లపల్లి**

మాజీ మంత్రి హరీష్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్తున్న మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న,బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.



## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సూర్య.ఇల్లంతకుంట**



నవ బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో, పొత్తురు, కంది కట్కూరు, ఆనంతారం, ముస్కానిపేట, అంబేద్కర్ సంఘాల భవనాల అవరణల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు తడకపెల్లి భూమయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిది పసుల వెంకటి, అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,నాయకులు,కదురు శేఖర్, దయ్యాల మల్లేశం, పట్నం మహేందర్, కనకయ్య, అంజయ్య, సతీష్ మహేందర్, అన్ని కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భాగంగా వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్న మండల అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ ని చందుర్తి మండలమిత్ర యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలొ నాయకులు గొట్టె ప్రభాకర్, కమలాకర్, ఉదయ్, దాస్ పాల్గొన్నారు.

## చిట్టి ఆనందరెడ్డి కుటుంబానికి మాజీ విఫ్ పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టిఆనంద రెడ్డి తల్లి మృతిచెందగా శుక్రవారం దహన సంస్కారంలో మానకొండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ విప్,ఆరెపల్లి మోహన్ పాల్గొని ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, నియోజ కవర్గ ప్రతినిధి పసుల వెంకటి,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు తడకపెల్లి భూమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామములో బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ, వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించరు. ఇట్టి కార్యక్రమంలో గంగాధర అంజయ్య, కన్నం అనీల్ కుమార్, కన్నం నవీన్, గంగాధర లక్ష్మణ్, నేరెళ్ల మునిందర్ గౌడ్, గయిశెట్టి మహేందర్, కన్నం శ్రావణ్ పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

### - నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న ఆయా శాఖల ఉన్నతాధి కారులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 7 డిసెంబర్ 2024



# కబర్దార్ ఎమ్మెల్యే వివేక్ ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడకు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో శుక్రవారం డాక్టర్ బీఆర్ అండ్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా ఎంఆర్పిఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగ ఎంఆర్పిఎస్ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు మంద కృష్ణ మాదిగ ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది అని అన్నారు. భారత రాష్ట్రం లోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్ట మొదటి గా భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపి అమలు చేస్తాం అని మాటా ఇచ్చారు అని నిండు అసెంబ్లీ లో మాట్లాడారు అని చెప్పారు. ఇప్పటి వరకు కమిటీల పేరుతో కాలయాపన చేయడం బాధాకరమని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంత్రి పదవి కోసం చిచ్చు పెడుతున్నాడు మాల ఎమ్మెల్యే లను పోగు చేసి హైదారాబాద్ లో మీటింగ్ ఎలా పెడుతారు అని విమర్శించారు. మాదిగ ఓట్లతో గెలిచిన మాల ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడటం అన్యాయం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన తరువాత అధికార పార్టీకి చెందిన మాల సామాజిక వర్గ ఎమ్మెల్యేలు ఎలా వ్యతిరేకిస్తారు అని ప్రశ్నించారు. మాదిగ సామాజిక వర్గం తలుచుకుంటే ఏ ఒక్క మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గెలిచే వారు కాదు అని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారి పాత్ర కీలకంగ ఉంది అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు ఎవరైనా అడ్డుపడితే అమలు చేయక పోతే తెలంగాణ రాష్ట్రం లోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఏకం అయి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీను (జగన్), సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీను, దోమాల నర్సయ్య, కొత్తూరి స్వామి, ఎలగుర్తి రవి,నేరెళ్ళ మహేష్, రొడ్డ శరత్,ప్రభుదాస్, బొక్కెన నరేష్, పర్లపల్లి సురేష్, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో టాక్సీ వ్యాన్ రాష్ట్రవ్యాప్త బందు జయప్రదం చేయండి

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో టాక్సి డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆటో బందును జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద కరపత్రాలు వాల్పోస్టర్ ఆవిష్కరణ చేశారు అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు ఎండి ముక్రం గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ మౌలానా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాలను కచ్చితంగా ఆటో టాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీలు చేయలేదని ప్రధానంగా ఆటో డ్రైవర్ కు పత్తి సంవత్సరం పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లు పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపనందున డిసెంబర్ 7న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంధు పిలుపులో భాగంగా ఈ జిల్లాలోని డ్రైవర్లు బందు పిలుపులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలో తహశీల్ చౌరస్తా వద్ద 68 వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం కౌన్సిలర్ దుర్గయ్య కౌన్సిలర్ నక్క జీవన్ కౌన్సిలర్ బాలే శంకర్, దుమాల రాజ్ కుమార్, భువనగిరి దేవయ్య, దుమాల గంగాధర్ నాయకులు, తదితులున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలీ

**- టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు**

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,మొగిలి రాజేందర్,రాజు,కోరే రాజు కుమార్, శ్రీలోక్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల అర్బన్**



నవ భారత నిర్మాత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రాం అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ నాయకులు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ నిర్మాతకు ఘన నివాళులు

**సూర్య - కథలాపూర్**



బడుగు బలహీనవర్గాలకు ఆశా జ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం మండల బడుగు బలహీన వర్గాలకు వర్గాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాగాండ్ల రమేశ్, బత్తుల నరేష్,అంబాటి రాధ కృష్ణ,మేస శ్రీధర్, కదారి స్వామి, కోట శంకర్, వర్దినేని లింగా రావ్, వేముల కృష్ణ తదితరులు ఉన్నారు.

## సఖి కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి

**సూర్య జగిత్యాల**




తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సఖి కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని సఖి కేంద్రం సపోర్ట్ ఏజెన్సీ నిర్వాహకులు ఏ శ్రీనివాస్.సఖి అడ్మిన్ లావణ్య, గౌతమి శ్రీవాణి సిబ్బంది పాల్గొని నివాళులర్పించినారు ఈ క్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ మహిళల నిమిత్తము హిందూ కోడ్ బిల్లు విషయమై తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినటువంటి గొప్ప వ్యక్తి అని ఇప్పుడు మహిళల కొరకు నడుస్తున్నటువంటి ప్రతి ప్రతి స్కీము ఆర్టికల్ 51కు అనుగుణంగా ఉంటుందని ప్రతి ఒక్కరికి ఆదర్శ నీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలోని మాల సంఘము ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల తిరుపతి, బంద్ర గంగాధర్, దేవి రవీందర్, దేవి అనిల్ కుమార్, శ్రీనివాస్ రాజలింగయ్య, స్వామి జూపాక, నరేష్ దేవి చందు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



నూతనంగా ఎన్నికైన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి హరి ప్రసాద్ లను ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరహరి, ఉపాద్యాయులు వారిని శాలువా తో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష గ్రామ ఎంపీటీసిగా గ్రామాన్ని, హరి ప్రసాద్ పాఠశాల అభివృద్ధి కమిటి అధ్య క్షుడిగా పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని చేశారని కొనియాడారు. శిరీష మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామాన్ని,పాఠశాలలను, రైతుల సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యా యులు వెంకటేష్, భగత్, ఉమారాణి, శివరంజని, రవి, ఎల్లయ్య, జ్ఞానే శ్వర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా

**సూర్య పెగడపల్లి**



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలు, పదవ తరగతి నుంచి ఎంటెక్ చదివిన వారికి ఉద్యోగాలు లభిస్తాయని, పదవ తరగతి ఫెయిల్ యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించబడతాయన్నారు. ఆసక్తి గలవారు పోలీస్ శాఖ క్యూఆర్ కోడ్, లేదా జిల్లా పోలీస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అన్నారు.

## ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు వినూత్న రీతిలో అవగాహన

**సూర్య జగిత్యాల**



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులతో వాహనచొధకులకు జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్ లో హెల్మెట్ లేని వాహన చోధకులకు శ్రీ చైతన్య పాఠశాల చిన్నారులతో పువ్వులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ సేఫ్ ఇండియా కార్యక్రమంలో బాగంగా ప్రమాదాల నివారణకు వాహన చోధకులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్ట్ ధరించాలని పాఠశాల విద్యార్థులతో అవగాహన కల్పించామన్నారు.

# యాసంగిలో సన్నవడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తుంది

## - పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో ఉదయం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము నుండి శాంతి పఠనమ్, జప పారాయనములు నిత్య పూజలు దత్తన్యాస దాతున్యాస బీజన్యాస రత్న నివాసములు పీఠ దేవత పూజలు శ్రావణ నక్షత్ర యుక్త మకర లగ్న శుభ ముహూర్తమున శ్రీ పెద్దమ్మ తల్లి, ముదిరాజ్, జంపన్న, కోత లింగన్న విగ్రహ యంత్ర





స్థిర ప్రతిష్టాపన మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శాంతి హోమాలు, బలి ప్రధానము, పూర్ణాహుతి, కుంబాభిషేకము, మంత్రపుష్పము, వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు పలువురు నాయకులు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు ఎమ్మెల్యే విజయ రమణారావుతో పాటు పలువురి నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ యాసంగిలో సన్న వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ 5 వందలు బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముదిరాజ్ కులస్తులు ఏకమై కలిసికట్టుగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీర్వాదముతో పందిళ్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మానికి రూ 10 పది లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్య పారిశ్రామిక శాఖ సొసైటీ అధ్యక్షులు దాసరి మల్లేష్ ఉపాధ్యక్షులు కందుల మల్లేష్ కార్యదర్శి బండి రవి, సభ్యులు పోతర వేన మహేష్, పోతర వేన లక్ష్మణ్, పోతర వేన సుధాకర్, పోతర వేన కొమురయ్య, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, బాల సమ్మయ్య, పోన్నమనేని దేవేందర్రావు,ఎండి మునీర్, మాదాసి సతీష్, అటికం శంకర్ గౌడ్, ఆరెల్లి రమేష్, ఇల్లందుల రమేష్ గౌడ్, ఉదయ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్స్

## - రోడ్డు ప్రమాద బాధితుడికి రూ.73 వేల ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితుడు గుర్రాల అర్జున్ అనే యువకుడి తల్లిదండ్రులైన గుర్రాల స్వరూప-రవిలకు కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామ కృష్ణా రెడ్డిల చేతుల మీదుగా రూ.73 వేల ఆర్థిక సహాయాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అందజేయించారు. గుర్రాల అర్జున్ ఇటీవల ద్విచక్ర వాహనం పై నుండి కిందపడగా తీవ్ర గాయాల పాలయ్యారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. అర్జున్‌కు ఇప్పటికే రెండు చోట్ల శస్త్ర చికిత్సలు జరగ్గా మరోచోట ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే అప్పులు చేసి రూ.5 లక్షల వరకు వైద్యానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. మళ్ళీ మరో



ఆపరేషన్ కోసం రెండు రోజుల అనంతరం ఆసుపత్రికి వెళ్ళాల్సి ఉందని తెలిపారు. అర్జున్ వైద్యం కోసం కమాన్ పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు తమ వంతుగా ఇప్పటి వరకు జమ చేసిన డబ్బులు అందజేశారు. ఇంకా దాతల నుంచి వచ్చే డబ్బులను కూడా సదరు బాధిత కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందజేస్తు అండగా నిలుస్తుండడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనలు తెలియజేశారు. అర్జున్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులందరికి వ్యవస్థాపక అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ముందు సాయం చేసేవారు అర్జున్ తల్లి గుర్రాల స్వరూప సెల్ నెంబర్ 9666905249కి పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మెడగోని విజయ్ గౌడ్, ఇనగంటి రోహిత్ రావు, సయ్యద్ జాకీర్, గీసగోని శ్రీనివాస్, నడిపెల్లి సూరజ్ రావు, మల్యాల రమేష్, దెయ్యాల రాజు, కల్వల వంప్రసాద్, దొనికెన విజయ్, బుర్ర రాజు, ఇనగంటి నరేందర్, ఎలబోయిన మల్లిఖార్జున్, అనవేన దేవేందర్, చొప్పరి తిరుపతి, రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ఆదివరహ స్వామి కళ్యాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలోని స్వయం భూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఆదివరాహ స్వామి క్షేత్రంలో శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్తీక మాసంలో స్వామివారి శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి క్షేత్రం లోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామి వారితో శ్రీదేవి భూదేవి లతో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకకు అధిక సంఖ్యలో భక్తజనులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదులను అందజేశారు. అలాగే స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, దుద్దిల్ల శీను బాబు లకు అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# జనవరి 19న మాదిగల మహాగర్జన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జనవరి 19న హైదారాబాద్ లో మాదిగల మహగర్జన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క నవీన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. మహాగర్జన సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కొత్తపల్లి దుర్గాప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు, జిల్లా కోశాధికారి, మంథని ఇంచార్జి కొయ్యల మొండి, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి మల్లేష్, నాయకులు కాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానికల్ బ్రాంచ్‌కు ఏదీ సాటి రాదు

## - ఎవర్ గ్రీన్ సబ్జెక్ట్ మెకానికల్
## - ఆర్.ఎఫ్.సీ. ఎల్ డీజీఎం ఠాకూర్

**సూర్య, సెంటినరీ కాలనీ**




మెకానికల్ బ్రాంచ్ కి ఏది సాటి రాదని మిగతా బ్రాంచీలు లేవని, మెకానికల్ ఎప్పటికి ప్రపంచంలో ఎవర్ గ్రీన్ సబ్జెక్టని రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ మెకానికల్ విభాగ అధిపతి, డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్ అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అర్ధోబోటిక్స్ రోబోటిక్స్ వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ వర్క్ షాప్ ను ఆయన ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ముఖ్య అతిథిగా రమేష్ ఠాకూర్ హాజరై మెకానికల్ విద్యార్థులకు ఉత్తేజిత ప్రసంగం అందించారు. ఇంజనీరింగ్ లో మెకానికల్ ప్రస్తుత కాలంలో ప్రాధాన్యత తగ్గిన విద్యార్థులు భయపడాల్సింది ఏమి లేదన్నారు. మెకానికల్ ఎప్పటికీ ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టు అన్నారు. సివిల్, ఎలక్ట్రికల్,మైనింగ్ లాంటి బ్రాంచ్ లన్నీ మెకానికల్ సబ్జెక్ట్ పై ఆధారపడినవే అన్నారు. మెకానికల్ విద్యార్థులకు ఉజ్వల భవిష్య త్తు ఉందన్నారు. మంథని జెఎన్టియుకు ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి ఆర్ఎఫ్సిఎల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా రోబోటిక్స్ అన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్నోవియన్స్ టెక్నాలజీకి చెందిన ట్రెయినర్స్ సతీష్ పడినాల్, శేఖర్ లాల్, ఫ్యాకల్టీ సలహాదారు పి.స్వప్న, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ బి. లోకేష్, బి. శ్రీనాథ్, వై. లావణ్య, ఎం.సంగీత, ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లూరులో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



అల్లూరులో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా వకీల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన అల్లూరు గ్రామములోని ప్రజలకు శనివారం రోజున ఉదయం 09.00 గంటల నుండి అల్లూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. కావున అల్లూరు గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పడాల రాహుల్ ప్యానెల్ ఘన విజయం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడాల రాహుల్
- కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ముత్యం శంకర్
- కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షునిగా పంజాల కృప సాగర్
- మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షునిగా అట్ల అనిల్ ముదిరాజ్
- చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షునిగా వోడ్నాల యజ్ఞేష్ పటేల్
- హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షునిగా చల్లూరి రాహుల్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గత సెప్టెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు మండల, నియోజకవరగం, జిల్లా రాష్ట్ర స్థాయి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పలితాలు డిసెంబర్ 4 న విడుదల అయ్యాయి.ఆ పలితాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడాల రాహుల్ విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ముత్యం శంకర్ విజయం సాధించగా, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా పంజాల కృప సాగర్, మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షులు అట్లా అనిల్ ముదిరాజ్, చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్ పటేల్, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా చల్లూరి రాహుల్ ఘన విజయం సాధించారు.4 నియోజకవర్గాల్లో 20 మండల అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగితే అందులో 18 మండల అధ్యక్షులు పడాల రాహుల్ ప్యానెల్ గెలిచింది.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయిన యువ జన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని, తనకి ఓటు వేసి గెలిపించిన తెలంగాణ రాష్ట్ర యువతకి కృతజ్ఞతలు తెలియజేశారు, తాను ఒక్కడినే కాకుండా తన ప్యానెల్ సభ్యులు అందరూ విజయం సాధించడం లో కీల పాత్ర పోషించి విజయం అందించడం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనతో పాటు తన ప్యానెల్ సభ్యులు అంత యువతకు అండగా ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తాం అని, తాను రాష్ట్ర స్థాయి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ముత్యం శంకర్ మాట్లాడుతూ గత పోయిన 4 ఏళ్ల పడాల రాహుల్ జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం అనేక ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు మరియు యువతకు చేసిన సేవ తన పనితీరుని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేస్తూ ఉంటానని తెలిపారు.గెలుపు ఓటములు సహజం తనతో పాటు పోటీ చేసిన ప్రతీ ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాటం చేస్తాం అని తెలిపారు.తమకి మద్దతు ఇచ్చి వోట్ వేసిన కరీంనగర్ యువతకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన ఓరుగంటి వెంకట రమణాచారి కుటుంబ సభ్యులు 18,118 రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బోడిగే వెంకటేష్ మాట్లాడుతూ చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణి కంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు గతంలో రాసిన దాతలు విరాళాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, పోరండ్ల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న మోది ప్రభుత్వం

- బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందకుంట గరుడ చౌరస్తాలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన సంస్కరణలతో నూతన భారతాన్ని ఆవిష్కరించేందుకు, ప్రజాస్వామిక నైతికతతో రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప సంస్కరణవాది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహనీయుని బోధనలతో ప్రజాస్వామిక భారత దేశాన్ని నిలిపేందుకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులం కావాలని, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి శీలం శ్రీనివాస్ కొత్త శ్రీనివాస్ ఆరెల్లి శ్రీనివాస్ గుత్తికొండ రాంబాబు కందాల రాజేందర్ చదువు సాయి రెడ్డి గురుకుంట్ల సంజీవ్ స్వామిదాసు రవి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పుల్లారెడ్డి సంతాప సభ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన నల్ల పుల్లారెడ్డి నవంబర్ 25న అనారోగ్యంతో మరణించాడు. వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు దశదినకర్మ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గణేష్ కళాబృందం మల్లారెడ్డిపల్లి వారిచే మాట, పాట, ఆట, కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ రచించిన పాటను సమ్మన్న, గజ్జెల వినోద పాడిన నాన్న పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గజ్జెల వినోద, శ్యామల ముదిరాజ్, వెంకటస్వామి, రామస్వామి, పెద్దన్న ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్, దరిపెల్లి మురళి, రజాక్, రచయిత, వాక్యత ముద్దసాని శ్రీనివాస్, కెమెరా మెన్ గంధం సుమన్, రాజు, రాయణవేణి సాగర్, దూలం సురేష్, గంధం ప్రశాంత్, కీబోర్డు సత్యం, డోలక్ రాజు, రిథంప్యాడు సుమన్, సౌండ్స్ హరిష్ చారి, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నల్ల కొండాల్ రెడ్డి, నల్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ రచయితల సంఘం కరపత్రం ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హైదారాబాద్ రవీంద్ర భారతిలో డిసెంబర్ 8న జరగనున్న తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభల కరపత్రాన్ని స్థానిక ఎస్సారార్ డిగ్రీ,పీజీ కళాశాలలో ప్రిన్సిపల్, తెరసం జిల్లా పూర్వ అధ్యక్షులు ఆచార్య కల్వకుంట రామకృష్ణ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ "తెలంగాణ అస్తిత్వ భాషా సాహిత్యాన్ని పరిరక్షిస్తున్న తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్యసభలకు జిల్లా నుండి కవులు రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొనాలని కోరారు". ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్, ప్రచార కార్యదర్శి గంగుల శ్రీకర్, రజిత, ప్రశాంత్, మహేందర్, సమత, మృదుల, అందె శ్రీనివాస్, నాగయ్యలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నలువాల సంజీవ్


**సూర్య మల్యాల**



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గ ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి నలువాల సంజీవ్ ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా మోతుకుల నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి కార్యదర్శిగా ముప్పర రవీందర్ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా గంగాధర చిన్న గంగ మల్లు సంయుక్త కార్యదర్శి దొనకొండ వినోద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సరుగు శ్రీనివాస్, మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి, మాదిగ ఎం ఎస్ పి జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగారం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్కే డైరీ వారి ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు పాల కేంద్రంలో పాలు పోసే పాడి రైతు గుంపుల చంద్రమౌళి-లక్ష్మి కూతురు మేఘన పెళ్లి సందర్భంగా ఎస్ఆర్కె డైరీ చైర్మన్ బండారి మారుతి పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొకూర్ మెంట్ ఆర్ఎం (పి&ఐ) సతీష్ రెడ్డి, జమ్మికుంట మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, రూట్ సూపెర్ వైజర్ ఆదర్శ్, సంతోష్, గ్రామ పాల సేవక్ ఏడెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి పైడి కుమార్, రామగుండం రాజ్ కుమార్, కార్యదర్శి రేణుక, ఎండి. ఫయాజ్ అలీ, అరుణ్, మేడగొని శ్రీనివాస్, రాసపల్లి కుమార్, ఈదునూరి లక్ష్మణ్, అంబాటి చందు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కిసాన్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక దళిత నాయకులతో కలిసి రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్, స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు ధర్పల్లి క్రాంతి, సంపతి అశోక్,కల్లెపల్లి నవీన్, రామంచ లక్ష్మణ్,వడ్లూరి లక్ష్మణ్,అశోక్, కనకయ్య, మేక లక్ష్మణ్, మారుతి, విజయ్ నాయి, ఖలీమ్, కోల సత్యనారాయణ స్వామి, గాలి రామచంద్రం, ఉప్పులేటి అజయ్, కోయ్యడ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తాం

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెల్మ కృష్ణారెడ్డి యూత్ మండల అధ్యక్షులు తిరుపతి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పాత్రికేయలలో వారు మాట్లాడుతూ ఇటీవల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆన్లైన్ ఎన్నికల నిర్వహించారు. ఆ ఎన్నికల్లో మా పైన నమ్మకంతో ఓటేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు 30% అవకాశం కల్పిస్తామని అన్నారని తెలిపా. సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు నాగుల సంజీవ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కటకం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

**- మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షు లు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి, సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని



కోర్టు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ దళితులకే కాక ప్రజాస్వామ్య ఫలితాలు అనుభవించని వారందరికోసం పోరాటం చేసి రాజ్యాంగంలో వారందరికీ శాశ్వత హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు, పేదరికంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి అన్ని వర్గా ప్రజల్లో ఉన్న పేదరికాన్ని, రుగ్మతలను తొలగించడానికి కృషి చేసిన మహనీయుడైన బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ నేడు వారి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు, గౌడ్, కొరివి అరుణ్ కుమార్,



గడ్డం విలాస్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కల్వల రామ్ చందర్, సిరాజు హుస్సేన్, ఆహమ్మద్ అలీ, కుర్రపోశయ్య, హర్ష మల్లేశం,కామ్ రెడ్డి రాంరెడ్డి, దీకొండ శేఖర్, వంగల విద్యాసాగర్, దన్ను సింగ్, రోల్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, బత్తిని చంద్రయ్య గౌడ్, బండి శరణ్య గౌడ్, రామిడి రాజిరెడ్డి జీడి రమేష్ ,గాలి అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి ,మమత, హసీనా, శిల్పా, మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత రెడ్డి, దండి రవీందర్, అమీర్, పర్వత మల్లేశం ,దుబ్బ నీరజ, శ్రీకాంత్, పోరండ్ల రమేష్, తంగేళ్ల కిరణ్ ,సుదర్శన్, రాచర్ల పద్మ, పరదల లింగమూర్తి, కుంభాల రాజకుమార్ ,మాలోతు మహాలక్ష్మి ,బత్తుల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15న అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ పరీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్రీనివాస రామానుజన్ భారతదేశ గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తనిమరియు వారు చేసిన కృషి ఎనలేనిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అమాట్-2024 గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు అమాట్ (అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్ )పేరుతో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్షను ఈ సంవత్సరం కూడా చాలా గొప్పగా ఈనెల 15 తెలంగాణ వ్యాప్తంగా అల్ఫోర్స్ పాఠశాలల్లో మరియు కళాశాలల్లో నిర్వహించడానికి అన్ని



సన్నహాలు చేయడం జరుగుతుందని తెలుపుతూ ఈ పరీక్ష 5 నుండి, పదవ తరగతి సీబీఎస్సీ, స్టేట్ ఐ సి ఎస్ ఈ విద్యార్థులు హాజరు కావచ్చని. ప్రతి తరగతిలో మొదటి 20 స్థానాలలో ఉన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 5000, 3000, 2000 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. 15వ తేదీన ఉదయం 10 నుండి 11 గంటల వరకు పరీక్ష నిర్వహించిందని ఈ పరీక్ష 100 మార్కులకు గాను నిర్వహించనని చెప్పారు ప్రతి సరియైన జవాబుకు నాలుగు మార్కులని, తప్పు జవాబుకు మైనస్ ఒక మార్కు ఉంటుందని చెప్పారు. ఆసక్తి గలవారు ఈనెల 12లోగా పేరు నమోదు చేసుకోవచ్చని తెలుపుతూ మరిన్ని వివరాలకు 92469 34441,92469 34456 మరియు 9398230614 నందు సంప్రదించగలరని చెప్పారు. విజేతలందరికీ ఈనెల 22వ తేదీన చాలా గొప్పగా నిర్వహింపబడే రామానుజన్ జయంతోత్సవాలలో, జాతీయ గణిత దినోత్సవాల్లో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ కరీంనగర్ లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈజీఎస్ ఆర్టీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్టాండ్ కరీంనగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కరీంనగర్ జోన్ కృషి రిశ్రుఖాన్, ఈడీ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, రీజనల్ రీజనల్ పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య కారు డిపో మేనేజర్ విజయ మాధురి, బిఆర్ అంబేద్కర్ బస్టాండ్ మేనేజర్ సురేష్, బస్టాండ్ అసిస్టెంట్ మేనేజర్ అంజయ్య, ఆర్ ఎం సూపర్డెంట్ సత్తయ్య, వన్ డిపో సూపర్డెంట్ ప్రసన్న కుమార్ రీజినల్ సెక్రెటరీ దొంత రాజయ్య, లచ్చిరాం నాయక్ రీజన్ నాయకులు లచ్చయ్య, ఎల్ ప్రకాష్ కే కుమార్ కిష్టయ్య అంజయ్య శ్రీనివాస్ ఏఎస్ఐ లక్ష్మీ నాయక్ తదితర సెక్యూరిటీ సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బంది అందరు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి రెండు నిమిషాలు మౌనం పాటి నివాళులర్పించారు.



## రాష్ట్రస్థాయి మానేటి లఘుచిత్ర పోటీలకు ఎంట్రీల ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫిలిమ్ సొసైటీ, తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మానేటి లఘు చిత్ర పోటీకి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం ఫిలిం భవన్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా క ఫీ సో, లఘు చిత్ర నిర్మాతల మండలి బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని లఘు చిత్ర కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి మానేటి లఘు చిత్ర పోటీలు నిర్వహిస్తున్నామని దీనికి సంబంధించి ఎంట్రీలు ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రథమ ఉత్తమ లఘు చిత్రానికి 20 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం, ద్వితీయ ఉత్తమ చిత్రానికి 10 వేల నగదు ప్రశం సా పత్రం, తృతీయ ఉత్తమ చిత్రానికి 5 వేల నగదు తో పాటు ప్రశంసా పత్రం, ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కరికి ఒక వెయ్యి రూపాయల చొప్పున ఐదుగురికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జనవరి- 2024 నుండి నవంబర్- 2024 నెల వరకు విడుదలైన 10 నుండి 20 నిమిషాల లోపు నిడివిగల లఘు చిత్రాల ఎంట్రీలను, 800/- రూ: ఎంట్రీ ఫీజు తో కరీంనగర్ ఫిలిం సొసైటీ, ఫిలిం భవన్, కలెక్టరేట్ రోడ్, కరీంనగర్ చిరునామాకు ఈనెల డిసెంబర్ 15 వరకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి బాధ్యులు సయ్యద్ ముజఫర్, మాడిశెట్టి గోపాల్, అశోక్ రావు, చిరంజీవా రెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగాలి

**- మానవ హక్కుల వేదిక**

**సూర్య జమ్మికుంట**




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఇందులో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఈ దేశాన్ని వివక్ష, అసమానతలు, హక్కుల ఉల్లంఘన లేని దేశంగా చూడాలని కలలు కన్నాడని అన్నారు. ఈ కార్యక్రమం లో మానవ హక్కుల వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్, సభ్యులు మారముల్ల కిరణ్, చైతన్య, సదానందం, సమ్మయ్య, కొత్తూరి కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరగబోయే మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల మహాసభల కరపత్రాలను రేగొండ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ జి. క్రాంతి కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## ప్రహారి గోడ నిర్మాణానికై భూమి పూజ చేసిన పురుమల్ల

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవ ర్గం లోని, రేకుర్తిలోని పెద్దమ్మ గుడికి ప్రహారి గోడ నిర్మాణానికై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ భూమి పూజ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.




# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

**సూర్య తిమ్మాపూర్**

ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతినీ సందర్భంగా మండల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ సంఘాల నాయకులు మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని,బహుజనులు అందరూ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అణగారిన వర్గాల కు అండగా నిలిచిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు,మీసాల అంజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగన్,వంతడుపుల సంపత్,కన్నం నర్సయ్య,ఎల్కపల్లి ఆంజనేయులు,అంబాల సతీష్, కోయడ మురళి,ఖమ్మం కృష్ణ, బొయిని తిరుపతి,అలువాల శంకర్,కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కన్నా సంస్కారమే ముఖ్యం

**సూర్య కరీంనగర్ టౌన్**



మానవ జీవితానికి డబ్బు ముఖ్యం కాదు. సంస్కారమే ముఖ్యమని U.S.A లో ఉన్నటువంటి పూర్వ విద్యార్థి కొమ్మెర చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సందర్శించి తాను ఇందులో పది సంవత్సరాలు చదువుకోవడం గొప్ప వరంగా భావిస్తున్నానని తెలిపారు. %నాతీుఎశ్రీవ% లో ఉద్యోగం చేస్తున్నటువంటి నేను నా సందేశాన్ని ఎంతో మందికి అందిస్తున్నానని ఇదంతా శిశు మందిర్ వల్లనే లభ్యమైనదని తెలిపారు. ఒక గది నిర్మాణానికి 8 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సమితి కోశాధికారి కొలుగూరి సదాశివరెడ్డి, సలహా సమితి సభ్యులు కొమ్మెర ప్రవీణ్ కుమార్ రెడ్డి %నాజూు%, గుజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# పెళ్లి పందిరిలో దేవుళ్ళ పక్కన అమ్మ ఫోటో

**- జన్మనిచ్చిన తల్లిని మర్చి పోలేని పెళ్లి కుమారుడు - చొప్పదండిలో ఆసక్తిగా జరిగిన ఓ పెళ్లి**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా జరుగుతోంది.ఇందులో విశేషం ఏమిటంటే పెళ్లి పందిరిలో ఉండే దేవుళ్ళ పక్కన ఒక ఫోటో అందరిని ఆకర్షించింది. ఆ ఫోటో ఎవరిది అంటే ఆ పెళ్లి కుమారుని తల్లిది.నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి అంటే పెళ్లి కుమారునికి ఎంతో ఇష్టం.వారి ఇంట్లోనే దేవుని గదిలో కూడా అమ్మ చిత్రపటాన్ని పెట్టి ప్రతిరోజు నమస్కరిస్తూ ఉంటాడు ఆ పెళ్లి కొడుకు.అనారోగ్యంతో తల్లి మృతి చెందడంతో ఆయన ఎంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు. అమ్మంటే ఎంతో ఇష్టం ఆయనకు.కొద్ది రోజులు దేవుడే లేడు అని అనుకున్నాడు. కానీ జన్మనిచ్చిన అమ్మ నాకు దేవత అని అమ్మ చిత్రపటాన్ని ఇంట్లోనే పూజ



గదిలో పెట్టి నిత్యం పూజలు చేస్తున్నాడు. పూర్తి వివరాలు కెళ్తే చొప్పదండి పట్టణానికి చెందిన సింహాచలం శశికళ జగన్మోహన్ స్వామి చిన్న కూతురు సుప్రియ అలియాస్ విష్ణుప్రియ కు వివాహము హైదరాబాద్ కు చెందిన తౌ టం వెంకటేశ్వర్లు జయలక్ష్మిదంపతుల ఏకైక పుత్రుడు నవీన్ కుమార్ తో వివాహం నిశ్చయమైంది.

చొప్పదండి పట్టణంలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు నిర్వహించారు. అయితే తల్లిని మర్చిపోలేని ఆ పెళ్ళికొడుకు హైదరాబాద్ నుండి వచ్చేటప్పుడు అమ్మ ఫోటో ను వెంట తెచ్చుకున్నారు. ఆకర్షణీయంగా సాంప్రదాయబద్ధంగా అలంకరించిన పెళ్లి పందిరిలో దేవుళ్ళ పక్కన అమ్మ ఫోటో నిలిపి అమ్మ ఉన్నదని సంతోషాన్ని నింపుకున్నాడు. దీనిని చూసిన పెళ్లికి వచ్చిన పెద్దలంతా కుమారుడు అంటే ఇలా ఉండాలి అని అందరూ ఆయనను కొనియాడారు.ఏది ఏమైనా పెళ్లి పందిరిలో జన్మనిచ్చిన తల్లిని దేవుళ్ళ పక్కన నిలపడం చాలా గొప్ప విషయమంటూ చర్చ జరిగింది.పెళ్లి మండపంలో తల్లి ఫోటో పెట్టడంతో అమ్మ దీవెనలు అందాయని ఆయన ఆనందాన్ని వెలిబుచ్చాడు.

# అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

**- డిఎస్పీ రాములు**

**01) సూర్య మెట్‌పల్లి:-**

అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు,బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని డీఎస్పీ అడ్లూరి రాములు అన్నారు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలకు డిఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మున్సిపల్ కమిషనర్ మోహన్ తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు జెట్టి లింగం, బిజెపి నాయకులు బొడ్ల రమేష్, తెలంగాణ జన సమితి కోరుట్ల ఇన్చార్జ్ కంది మోహన్ రెడ్డి వేరు వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మగ్గిడి వెంకట నరసయ్య, భత్తుల నరేష్,



లింగంపల్లి సంజీవ్, బత్తుల భరత్, గోరువంతుల ప్రవీణ్ కుమార్, బిట్లుగు కార్తీక్, కౌన్సిలర్ లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**బంటుపేట లో....**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని బంటుపేట లో ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిట్లుగు కార్తీక్, కారం కిషోర్, గుమ్మడి విక్రమ్, రవి, కంబ నాగరాజు, సురేష్, కారం రాజశేఖర్, రాజేష్, బోలుమల్ల కిరణ్, దొంగేరీ శ్రీనివాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**బార్ అసోసియేషన్ లో...**

పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తి అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అలుముల రాంబాబు, వేణుగోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, ఓజ్జల శ్రీనివాస్, బక్కురి రమేష్, నరసయ్య, లక్ష్మణ్, జగన్, రాజశేఖర్, సుధాకర్, రమణ, ప్రవీణ్, సత్యం, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, గంగాధర్, దీక్షిత్, సాయి కృష్ణ, రాములు, రజాక్ పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

**- ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు.ఆగ సురేష్, భూరం సంజీవ్**

**సూర్య మెట్‌పల్లి:-**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర పార్కులో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి ముందు కొల్హాపూర్ మహారాజా ఆర్థిక సహకారంతో 31, జనవరి, 1920లో డాక్టర్ అంబేద్కర్ 'మూక్నాయక్' పక్ష పత్రికను ప్రారంభించి. నిమ్నకులాల పోరాటాలు, అంబేద్కర్ చేసిన ప్రసంగాలు, రచనలు ఈ పత్రిక ప్రచురించేవారు. విషయం పట్ల అవగాహనతో, ఆధారాలతో, పాఠకులు వాస్తవాలను గ్రహించి, అంగీకరించే రీతిలో 'మూక్నాయక్" పత్రికను ఆయన నిర్వహించారు. అంటరానితనం నిర్మూలన, సంఘసంస్కరణ మీద జరుగుతున్న చర్చలు, వాదప్రతివాదాలు ఈపత్రికలో ప్రచురించేవారని ఇలా అంబేద్కర్ పలు పత్రికలకు సంపాదకుడిగా పనిచేశాడని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆరట్టు ఉత్సవం

**సూర్య కోరుట్ల టౌన్.**

కేరళ సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా నిర్వహిస్తున్న అరట్టు మహెూత్సవం కోరుట్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్థానిక శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో ఉన్న కోనేరులో అయ్యప్ప ఉత్సవ మూర్తికి పాలెపురాంశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు మంగళ స్నానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి రథోత్సవం శోభయాత్ర ద్వారా దీక్షాపరుల పేట తుళ్ళి ఆటలతో,భజనలతో పట్టణ పురవీధుల నుండి అయ్యప్ప దేవాలయం వరకు నిర్వహించారు.అన్నప్రసాద దాతగా యాదగిరి వరప్రసాద్ రావు - ఉమారాణి దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి తోట రాజు,కోశాధికారి జుంబర్తి రమేష్,ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్,నిమిషకవి నాగరాజు,తులసి కృష్ణ సహాయ కార్యదర్శి కాసు క్రాంతి,గెల్లె శ్రీనివాస్,చలిగంటి వినోద్ కుమార్,గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్,గడ్డం మధు,ముక్కెర చంద్రశేఖర్,బెజ్జరపు రాజు,గాజంగి లక్ష్మీపతి,గెల్లె గంగాధర్,అల్వాల శ్రీనివాస్,బొమ్మ రాజేశం,నేతి శ్రీకాంత్,వాన్కార్ రాజు,కల్లూరి సాయి,అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**సూర్య జగిత్యాల**



వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి రవీందర్ రెడ్డి అందజేశారు.. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రందలాయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు. విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.. నిరుద్యోగ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇన్‌స్పైర్ మనక్

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**




పాఠశాల దశ నుండి విద్యార్థుల్లో వినూత్న ఆవిష్కరణలకు ఉపాధ్యాయులు విద్యార్థులను నూతన ఆవిష్కరణలు చేసే విధంగా ప్రొత్సహించి జిల్లాను ముందంజలో నిలపాలని, విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించి వారిని నూతన ఆవిష్కరణల దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఓల్డ్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-2025 జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శన కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రగొత్తం, డి ఈ వో కె రాము జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, ఎం ఈ వో లు భీమయ్య, గాయత్రి, జమున డిసిఇబి సెక్రెటరీ అసిస్టెంట్ కమిషనర్ రాజ్యమౌళి ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు ఉన్నారు



# బిఎస్పీ ఆధ్వర్యంలో బి.ఆర్.అంబెడ్కర్ వర్ధంతి సభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచమేధావి భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కో ఆర్డినేటర్ బి ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నిషాని రాంచంద్రం లింగంపల్లి యాదగిరి రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్యతో కలిసి హాజరైన అయన మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న బహుజన జాతులకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మన ప్రజలకు అందుతున్నాయంటే దానికి మూల కారణం అంబేద్కర్ త్యాగమే అని అయన కొనియాడారు..మనం మన మహనీయులు ఇచ్చిన సిద్ధాంతాన్ని ఆధారం గా చేసుకొని మన పార్టీ ని ముందుకు తీసుకెళ్తూ ఉన్నామని అయన అన్నారు..ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య కళ్లేపల్లి రాజేందర్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి జిల్లా కార్యదర్శి మాతంగి మల్లయ్య అన్ని అసెంబ్లీ ల అధ్యక్షులు ఇంచార్జి లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బావిలో దూకి మహిళా ఆత్మ హత్య

**సూర్య గంగాధర**

గంగాధర మండలం గట్టుబత్కూర్ గ్రామానికి చెందిన ఓ మహిళా జీవితం పై విరక్తి చెంది బావిలో దూకి శుక్రవారం ఆత్మ హత్య చేసుకున్నట్లు గంగాధర ఎస్సై జి. నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండా లక్ష్మి 61 సంవత్సరాలు అను ఆమెకు గత మూడు సంవత్సరల క్రితం నుండి నరాల వ్యాధి తో బాధపడుతూ వుండగా అప్పటి నుండి కరీంనగర్ లోని పలు దవఖానలో చూపించి మందులు వాడిన కానీ అట్టి వ్యాది నయం కాలేక జీవితం పై విరక్తితో మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇంటిలో ఎవరు లేని సమయం లో ఇంటి నుండి వెళ్లి గ్రామ శివారు లోని గ్రామపంచాయతి నల్లాల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. సంఘటనపై కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినైనది.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

**సూర్య -కోరుట్ల**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పలువురు వక్తలు కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్, ఆర్డిఓ జివాకర్ రెడ్డి, తహసిల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కోరుట్ల సిఐ సురేష్ బాబు, కౌన్సిలర్లు మోర్తాడు లక్ష్మీనారాయణ ,బలిజ పద్మా రాజారెడ్డి లతోపాటు పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే



ప్రస్తుతం మనము అన్ని హక్కులను పొందగలుగుతున్నామన్నారు. ఈ వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బద్ది మురళి, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపెల్లి నగేష్, మాదిగ సంఘ అధ్యక్షుడు శనిగారపు రాజేష్, మగ్గిడి వెంకటి, గంగా నరసయ్య, రాస భూమయ్య, చిట్యాల లచ్చయ్య, సామల వేణుగోపాల్, లక్ష్మణ్, మోర్తాడ్ రాజశేఖర్, దశరథం, దేవదాస్, బలిజ సంతోష్ కుమార్ ఉయ్యాల శేఖర్, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఏకీన్ పూర్ లో.....**

కోరుట్ల పట్టణములోని విలీన గ్రామమైన ఏకీన్పూర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,కౌన్సిలర్ బద్ది సుజాత -మురళి తో పాటు అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు రాస భూమయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బద్దినరసయ్య(అడ్వకేట్),గోరు మంతుల నారాయణ, జి న్న గంగా నరసయ్య, మ్యాదరి రాజేష్, మ్యాదరి మారుతి, బైర శ్రీనివాస్, ఎర్ర రాములు, గట్టయ్య, శంకర్, గౌతమ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ను చరవాణి ద్వారా పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన భారాస సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనుగందుల ఉదయశ్రీ భర్త ఏనుగుందుల లింగం గౌడ్ ప్రమాదవశాత్తు గాయపడగా వారిని చరవాణి ద్వారా మాజీ ఎంపీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించి,కుటుంబానికి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య బాగోగులు ఎమ్మెల్సీ కవిత అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటానని కవిత లింగం గౌడ్ కు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## షాజపూర్ లో రాఘవ పూర్ ఒగ్గు డోలు ప్రదర్శన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని షాజపూర్ లో గంగౌర్ ఉత్సవ్ పేరు తో ఈ నెల 5 న నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్దపల్లి జిల్లా, మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన ఒంకార్ ఒగ్గు డోలు కళా బృందం ఆధ్వర్యంలో డోలు కళను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేశం లోని పలు రాష్ట్రాల్లో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాల్లోతెలంగాణ రాష్ట్రం నుండి ఒగ్గు డోలు కళా ను ఆదరిస్తునందుకు టీం లీడర్ కుంట సదయ్య ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాఘవ పూర్ నుండి కుంట రాజ్ కుమార్, కుంట సదయ్య, ఈరు రమేష్, జంగిలి పోచాలు, కుంట సిద్దార్థ తో పాటు 15 మంది కళాకారులూ వెళ్లారు.

## జగిత్యాల జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో సిద్ధార్థ విద్యార్థులు

**సూర్య, కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ గల విద్యార్థులను తయారు చేయడంలో సిద్ధార్థ విద్యా సంస్థలు ఎప్పుడు ముందుంటాయి పిల్లల నైపుణ్యాలను వెలికితీసి వారి యొక్క ఆలోచన విధానాన్ని రాబోయే కాలానికి తగిన విదంగా మారుతున్న పరిస్థితులను ఏవిదంగా కాపాడుకోగాలమో భవిష్యత్ తరాలకు అనుగుణంగా వారి యొక్క ప్రదర్శనలను జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచారు వారి ప్రదర్శన నైపుణ్యాన్ని జిల్లా స్థాయి అధికారులు తిలకించి విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు ఉత్తమ ప్రదర్శన చేసిన పాఠశాల విద్యార్థులను కరస్పాండెంట్ దామోదర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎడ్ల నవీన్, ముస్తఫా, నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## నూతన వధువరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ రాధారపు రాంచంద్రం కుమారుడు అనిల్ - మేఘన, మల్లన్నపల్లిలో మండల లింగయ్య కుమారుడు మండల కర్ణాకర్ - అశ్విత, కన్నవేన కోమల - రాజయ్య కూతురు అనూష - అనిల్, ఘన్ముకులలో కొంక రేణుక - రాజేశం కూతురు కొంక అఖిల - కార్తీక్ ల వివాహాలకు శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్లు మాదాసి సునీల్, రషీద్, ఐలయ్య యాదవ్, చదువు జైపాల్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కంకణాల జగదీష్ రెడ్డి, పోతరవేన సతీష్, దుర్గం భిక్షపతి, మధుకర్, కర్ర రామ్ గోపాల్ రెడ్డి, మండల రాజయ్య, చింతల హరీష్ రెడ్డి, ఎండి. సోహెల్, ఆవాల రామకృష్ణ, మోహన్ రెడ్డి, ఒరేం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యాళ్ల నందిని అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని వ్యాయామ ఉపాధ్యాయుడు సానబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఉమెన్ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన నందిని రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు.ఈ నెల 7 నుండి 9వరకు హైదరాబాద్ లో లోని లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్ అభినందించారు.



## విజయవంతంగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర

**- 108 ప్రాంతాలలో కార్యక్రమాల పూర్తి**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర విజయవంతంగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి, జూలపల్లి ,సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి, మంథని ముత్తారం, కమాన్ పూర్, మంథని, పాలకుర్తి, అంతర్గం , ధర్మారం మండలాల్లో, పెద్దపల్లి మున్సిపాలిటీ, మంథని మున్సిపాలిటీ రామగుండం కార్పొరేషన్ , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుంది.జిల్లాలో ఇప్పటి వరకు ప్రజాపాలన కళా యాత్ర తెలంగాణ సాంస్కృతిక సారధి రెండు బృందాల ద్వారా 108 ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వం లక్ష్యాలు, రైతు బాగు కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళలను కోటీశ్వరుల్ని చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని హనుమంతుని పేటలోని ఆరవ వార్డు ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ మాస సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు యజ్ఞ ఎన్జైన్ట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు పల్లె శాంతిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు పియోరినా పాల్గొని, రోగులను పరిశీలించి, వైద్య పరీక్షలు చేసి తగిన మాత్రలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుమలత, హెలెనా, ఆర్చన, అక్షయ, దేవమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుడి ఓదార్యం...అయ్యప్పలకు అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మతసమరస్యాకు అతీతంగా సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు నిర్వహించారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పలువురు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జీ లలిత ఎంపీ ఓ భాస్కర్ అయ్యప్ప భక్తులు రమణారెడ్డి సుధాకర్ రావు క్రాంతి బాబు, బాణాల, తిరుపతి, అనవేద లక్ష్మీరాజం బాణాల కుమార్ ప్రశాంత్ గౌడ్, పిసి శ్రీనివాస్, సతీష్, పాశం ఓదెలు యాదవ్, మణికంఠ తో పాటు దండే సదయ్య గుల్లం సతీష్ గుల్లం హరీష్ పాల్గొన్నారు.

## అభిమాన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేములవాడ డివిజన్ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మహనీయుల ఆశయాలను సాధించుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, దుమ్ము ఆనంద్, గుండ థామస్, ఆవు నూరి ప్రభాకర్, జింక శ్రీధర్, గుర్రం తిరుపతి, సంటి మహేష్, మూల కిషోర్, సిరిగిరి శ్రీకాంత్, లింగంపల్లి కిరణ్, బొడ్డు రాములు, పిట్టల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, న్యాత మహేష్, సంటి రాజేందర్, నేదురి శ్రీకాంత్, లక్కే రవి, లక్కే దినాకర్, మ్యాకల ప్రశాంత్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా ప్రజాపాలన విజయోత్సవాలు

**- కోరుట్ల అసెంబ్లీ ప్రజాపాలన విజయోత్సవాల కో ఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్**

**సూర్య- కోరుట్ల/కోరుట్ల రూరల్**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజా పాలన విజయోత్సవాలను అయిలాపూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణు గోపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, గృహ లక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని, పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని,



అన్నారు.. ఈ కార్యక్రవ ంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఐలాపూర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీ ంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూద బాపురెడ్డి, పల్లపు రాజు, జక్కుల రాజం,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, ఎక్స్ జెడ్పిటిసి తోటగంగాధర్, మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్,మరి పెల్లి జనార్ధన్,ఆర్మూర్ గంగాధర్, చిట్టిబాబు, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,నాగునూరి గంగాధర్,ఆవు నూరి కాశిరెడ్డి, కుర్మ తిరుపతి, గడ్డం హన్మక్క,ఎనుగందుల పద్మ,రసూల్,మహేష్,తొట్ల మహేష్, పల్లపు అశోక్,అదీబ్,పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగి సారం శివప్రసాద్,చిరా గ్,రాజశేఖర్, చంద్రమౌళి, గంగాధర్, బక్కన్న, సాగర్,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కల్వకుంట్ల గొప్పలు తప్ప ఏమీ లేదు

**- కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్**

**సూర్య మెట్‌పల్లి:-**

కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అనవసరపు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మెట్‌పల్లి కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఈ ఒక్క సంవత్సరంలోనే 830 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ రూపంలో అందజేసిందని అన్నారు. కానీ ఇవన్నీ తెలియని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



కి మతిమరుపు ఎక్కువని, ఈ మతిమరుపుకి వైద్యం చేయించుకోవాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట గ్రామంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో నిజాం ఫ్యాక్టరీని స్థాపించిందని సక్రమంగా నడిచి రైతులకు లాభాలు అర్జించి పెడుతున్నటువంటి ఫ్యాక్టరీని అప్పటి ఎమ్మెల్యే తన స్వార్థం కోసం కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీలు నడవకుండా చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబాన్నిదని అన్నారు. వారి కుటుంబం వేలకోట్ల అక్రమ సంపాదన చేశారని కృష్ణారావు విమర్శించారు. అక్రమ సంపాదనలో కల్వకుంట్ల కుటుంబం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఇప్పటికైనా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు పొన్నాల ఎల్లేష్, బుర్ర మహేందర్ గౌడ్, జాకీర్ హుస్సేన్, శ్రీధర్, ప్రసాద్, జలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, క్యాబ్. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికై జరిగే బందును జయప్రదం చేయండి

**-ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆటో, క్యాబ్. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికై ఈ నెల 7వ తేదీన జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ అన్నారు. 8వ కాలనీలో పట్టణంలో ఆటో స్టాండ్ వద్ద జరిగే బందు కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల మంది ఆటో, క్యాబ్ లు నడుపుకుంటూ జీవనం కొనసాగిసు _న్నారని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆటో క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందన్నారు. మోటార్ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపచేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయా లని, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటోలకు క్యాబ్లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని తదితర డిమా ండ్ల సాధన కోసం ఈ నెల 7వ తేదీన జరిగే బందులో ఆటో, క్యాబ్, అండ్ ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రవికుమార్, మరియు ఆటో డ్రైవర్స్, టాటా మ్యాజిక్, ట్రాలీ కార్మికులు రవీందర్, డి.లక్ష్మణ్, కే.గోపి, షఫీ, శ్రీనివాస్, నాగేందర్, కనకరాజు, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పెద్ది మహేష్‌కు సన్మానం

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణానికి చెందిన పెద్ది మల్లవ్వ-బీరయ్య దంపతుల కుమారుడు పెద్ది మహేష్ ఇటీవలే వెలువడిన సింగరేణి ఫలితాల్లో JME(జూనియర్ మైనింగ్ ఇంజనీర్)ఉద్యోగం సాధించాడు. వీరిది రైతు కుటుంబం, ఒక రైతు కుటుంబం నుండి ఉద్యోగం సాధించడం వల్ల కొత్తపల్లి పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. కురుమ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి చిట్కురి శ్రీనివాస్ శాలువాతో సన్మానం చేశారు.



# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన

**సూర్య గంగాధర**



గత కొంతకాలంగా మాజీ సర్పంచుల పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం గంగాధర ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్లకార్డులతో మాజీ.సర్పంచుల జేఏసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల జె ఏ సి జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరాజం(సాగర్).మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు తీర్చలేక కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఈ నెల 9న,సోమవారం నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేపడతామని అధిక సంఖ్యలో జిల్లాలోని సర్పంచులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.అనంతరం ఎంపీడీఓ దమ్మని రాము కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు.మడ్లపెల్లి గంగాధర్. ఎండి నజీర్.వేముల దామోదర్.రామిడి సురేందర్.వడ్లూరి ఆదిమల్లు.రెండ్ల శ్రీనివాస్.బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి.అముదాల రమణరెడ్డి.రాసురి మల్లేశం. కొంకటి శంకర్. పొట్టాల కనుకయ్య.తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ దేవతకు బోనాలు సమర్పించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 39 వార్డులకు సంబంధించిన ముదిరాజ్ కుల బంధువులు పోచమ్మకు బోనాల సమర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం మహిళలు బోనాలు ఎత్తుకొని సిరిసిల్ల పాత బస్టాండ్ నుండి ఊరేగింపుగా బయలుదేరారు.డప్పు చప్పులతో యువకుల నృత్యాలతో పోచమ్మ దేవాలయానికి బోనాలతో మహిళలు తరలి వెళ్లారు.అనంతరం పోచమ్మ తల్లికి వండిన బోనాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి నాగరాజు, గౌరవాధ్యక్షులు కర్నాల భద్రాచలం,ఉపాధ్యక్షులు కర్ల పరశురాములు, కోశాధికారి చెన్నమనేని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్,సహాయ కార్యదర్శి జెట్టి కొమురయ్య,పండగ స్వామి, కార్యవర్గ సభ్యులు శివ మనోహర్ కీసరి సత్య ప్రభాకర్,కీసరి రామకృష్ణ,చిక్కుడు మహేష్, సుబ్రహ్మణ్యం,ముదిరాజ్ సంఘం నాయకులు వంకాయల కార్తీక్,రాగుల పెద్ద శ్రీనివాస్,పండగ దేవయ్య,ఎంబిరి నర్సయ్య,మామిండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు మండలం కొండపల్కల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దూలం దేవేంద్ర - వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని ఆమె స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని దేవేంద్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, గట్టు రవి, నల్లగొండ భద్రయ్య, దాసరి రాజు, దూడూరి సంపత్, ఎస్డి జాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య ముస్తాబాద్**



స్థానిక పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీలు నిర్వహించారు.వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు రూమ్, రైటర్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగులో ఉన్న కేసుల సంఖ్య తగ్గించడానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలీ .ప్రతి గ్రామ గ్రామాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని, ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్తించాలని,పాత నేరస్తులపైన నిఘా ఉంచాలని నేరాలు ఎక్కువ జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచాలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రజలతో సత్సంబాంధాలను మెరుగుపరుచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలపై మహిళా చట్టాలు,సైబర్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు.తదనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధులకు మహిళలకు దుప్పట్లు, యువతకు స్పోర్ట్స్, టీ షర్ట్స్, అందించారు. ఈ కార్యక్రమములో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ మొగిలి, ఎస్ఐ గణేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

**- ఆయన సేవలు మహోన్నతమైనవి**

**- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఎంతో గాను సేవలు చేసిన మహనీయుడు అని భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ వారిని పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆయన వెంట ఉన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి సమాజానికి ఆదర్శం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారత రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని, అయన ఆలోచన భావనలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాంకరణ చేసి ఘనమైన నివాళి అర్పించిచారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నియోజవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిగా శ్రీకోటి శ్రీకాంత్

**సూర్య మల్యాల**



చొప్పదండి నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శిగా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందినశ్రీ కోటి శ్రీకాంత్ గెలుపొందారు. ఇటీవల ఆన్లైన్‌లో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఫలితాల్లో అయన గెలుపొందారు. తనకు ఓటు వేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీఅభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. శ్రీకాంత్‌ను కాంగ్రెస్ నాయకులుపలువురు అభినందించారు.

## ఆర్జీ-3, ఏపీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు శనివారం నాడు దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దివ్యాంగులకు క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయబడునని తెలిపారు. సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల్లో ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లయితే శనివారం ఉదయం10.00 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలం కేంద్రంలోని మధురానగర్ ఎక్స్ రోడ్డులో నిర్వహించిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలలో మండల కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. మండలంలోని ఉప్పర మాల్యాల గ్రామ అంబెడ్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు సముద్రాల అజయ్, ఎస్ ఐ జి నరేందర్ రెడ్డి గ్రామంలోని అన్ని కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల బ్యాక్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, నలువాల సంజీవ్, మారంపల్లి గంగాధర్, తాళ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులరా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




తోట ఆగయ్య భాష మార్చుకోకపోతే ప్రజలచే చిత్కారం తప్పదని,ప్రెస్ మీట్‌లు పెట్టి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు తోట ఆగయ్యకు హితవు పలికారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వంతడుపుల రాము, గడ్డం కిరణ్ లు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తోట ఆగయ్య తన భాషను మార్చుకోవాలని లేకుంటే ప్రజలే తిరగబడి కొట్టే పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు. బూట్లు నాకి పదవులు తెచ్చుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేరని పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీలో అదే జరిగిందని గుర్తు చేశారు. చిల్లర మాటలు మానుకొని ప్రభుత్వం చేసే పలు సంక్షేమ పథకాల్లో భాగస్వాములు కావాలని తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కత్తెర దేవదాస్, యెల్లే లక్ష్మీ నారాయణ, వంతడుపుల రాము, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన, గోనె శరణ్య, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజు, మంగ ప్రశాంత్, అన్నల్దాస్ భాను, భూక్య గజంలాల్, నేరెళ్ల శ్రీకాంత్, నీలి రవి, ఆడెపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయం గొప్పది

**సూర్య, రాయికల్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయం చాలా గొప్పదని పలురు నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని అంబేత్కర్ విగ్రహం వద్ద,అలాగే మండలంలోని ఇటిక్యాల, భూపతిపూర్, అల్లీపూర్ గ్రామాలలో అంబేద్కర్ చిత్రపటాలకు విగ్రహాలకు ఘనంగా నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ b అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు మండల ప్రవీణ్,రౌట్ల కిష్టయ్య, లక్ష్మణ్, దిలీప్ కుమార్, మురళి, తాజా మాజీ సర్పంచ్‌లు జక్కుల చంద్రశేఖర్, నీరటి శ్రీనివాస్,రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్, సింగిల్ విండో చెర్మన్ ముత్యం రెడ్డి,తిరుపతి రెడ్డి,సంతోష్, రాజారెడ్డి,రాయికల్ గోసంగీయువజన సంఘం అధ్యక్షులు కుశనపెల్లి మహేందర్,కలమడుగు శ్యమ్,రమేష్ ,మల్లేష్ ,నవదీప్,దినేష్,రోహిత్, సంపతి మధు కుమార్,రైకంటి సునీల్,సొరపాక పవన్ కళ్యాణ్, కధాసు అన్వేష్ ఆయా గ్రామాల నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత రాజ్యాంగ ప్రదాత, బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ 68వ వర్ధంతి వేదు కలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో చట్టాలను రూపొందించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు కత్తెర దేవదాస్,తుంగ శివరాజ్,నాలుక సత్యం, కంసాల మల్లేశం,మాల మహానాడు నాయకులు రాగుల రాములు,సిరిగిరి రమేష్,సిపిఐ నాయకులు గుంటి వేణు,కడారి రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి ప్రకాష్,సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య,రాగుల జగన్,యేళ్ళ లక్ష్మీ నారాయ ణ, గోలి వెంకటరమణ,కల్లూరి చందన, ఆడపు చంద్రకళ,బిఆర్ఎస్ నాయ కులు తోట ఆగయ్య,జిందం చక్రపాణి,మ్యన రవి,మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్టు కిట్టు, కన్నూరి సది, ఇరుగురాల సంపత్, రేండ్ల కుమారస్వామి, తాటి శంకర్, మల్యాల పరశురామ్, ఆసం రాజు, ఆసం ప్రభాకర్, రోడ్డ భూమయ్య, కలగూర ఓదెలు, ఆరెపల్లి ముండయ్య, ఇరుగురాల నరసయ్య, కలగూర రాములు, వేముల గణేష్, పిల్లలమర్రి అనిల్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 66 వ వర్ధంతిని నిర్వహించారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో 66వ అంబేద్కర్ వర్ధంతిని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, కుందారపు సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**సూర్య, వీణవంక**



హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కలవడానికి వెళ్లకుండా ముందస్తుగా శుక్రవారం వీణవంక మండలం మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, కొండపాక మాజీ ఎంపీటీసీ మమత తిరుపతి రెడ్డిలను అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

# కార్మికుల హక్కులను ప్రభుత్వం కాల రాస్తుంది

## - బీడీ కార్మికులకు తక్షణమే న 4016 అమలు చేయాలి

## - తెలంగాణ బీడీ కామ్ గారి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల ర్యాలి

**సూర్య కామరెడ్డి**

రాష్ట్రంలో పనిచేస్తున్న 10 లక్షల మంది బీడీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వ విధానం ద్వారా కార్మికులకు ఉపాధి కరువైందని తెలంగాణ బీడీ కామ్ గార్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం రామారెడ్డి రోడ్డు నుండి బీడీ కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్కు బీడీ కార్మికులు ర్యాలీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి బీడీ కార్మికురాలికి నెలకు 26 రోజుల పని కల్పించాలన్నారు. నెలకు 8 రోజుల నుండి 12 రోజులు మాత్రమే పని కల్పిస్తూ చేతులు దులుపుకుంటున్నారన్నారు. కార్మికులకు పని కల్పించాలని 40 బీడీ సంఘాలు తెలంగాణ బీడీ కామ్ గార్ ఫెడరేషన్ ద్వారా బీడీ కంపెనీలపైన లేబర్ డిపార్ట్మెంట్లో కేసులు పెట్టడం




జరిగిందన్నారు. 2016 నుండి 2024 వరకు కామారెడ్డి లేబర్ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన లేబర్ అధికారులు మాత్రం కంపెనీలపై దాడులు చేసిన దాఖలాలు లేవన్నారు. బీడీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్ణయించే బీడీ వెల్ఫేర్ ఆస్పత్రి కామారెడ్డిలో ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి బీడీ కార్మికులపై ప్రేమ ఉంటే తక్షణమే కామరెడ్డిలో బీడీ వెల్ఫేర్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. బీడీ పరిశ్రమల్లో బీడీలు చుట్టే కార్మికులు అందరికీ చేతినిండా పని కల్పించా లన్నారు. బీడీ కార్మికుల కనీస వేత నాలు పెరుగక అరకోర వసతిలో బీడీ కార్మికుల పరిస్థితి అగమ్య గోచరం గా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు నూతన పెన్షన్లు మంజూరు చేసి, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులకు నెలకు 4016 పెన్షన్లు తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు అనుముల గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివంది సత్యం,ఐరేని రాజేందర్, పర్వవ, రాజమణి, రజినీకాంత్, నర్సింలు,లింగం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, అణగారిన వర్గాల బానిస సంకళ్లను తెంచిన యోధుడు, సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన పట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజీమ్ ఘన విజయం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అజీమ్ ఘన వి జయం సాధించారు. ఆయనకు ఓ పెన్ కేటాగిరీలో భారీ మెజార్టీ లభించింది. ఈ సందర్భంగా అజీమ్ విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన ఏడాది కాలం సమర్థవంతంగా కొనసాగిందని, ప్రజలకు హామీలైన 6గ్యారంటీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా పని చేయడంతో పాటు పార్టీ పటిష్టతకు పాటుపడుతానన్నారు. యువతకు అండగా నిలుస్తూ వారి సమస్యలనుపరిష్కరిస్తానన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స వాకారంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. తనకు భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు, యువతకు రుణపడి ఉంటానని అన్నారు. అజీమ్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జనవరి 19న మాదిగల మహాగర్జన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జనవరి 19న హైదారాబాద్ లో మాదిగల మహగర్జన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క నవీన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. మహాగర్జన సదస్సుకు పెద్ద సంఖ్య లో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కొత్తపల్లి దుర్గాప్రసాద్, రాష్ట్ర ఉపాధ్య క్షులు కన్నూరి బాబు, జిల్లా కోశాధికారి, మంథని ఇంచార్జి కొయ్యల మొండి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమే తప్ప స్వార్థం తెలియని మహోన్నతుడు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంకు చెందిన ఎలుక ఆంజనేయులు మాట్లాడుతు ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి పురస్కరించని, కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ప్రపంచ మేధావి మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి డిసెంబర్ 6 ఈరోజు అత్యంత విషాదకరమైన రోజు, అణగారిన వర్గాలకు, అభాగ్యులకు అండగా ఉన్న అఖండ జ్యోతి ఆరిపోయినది. తను లేకున్నా ఎల్లవేళలా అణగారిన వర్గాలకు అండగా ఉండేందుకు అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఆ మహామనిషి మహాపరినిర్వాణ రోజు సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనమైన అశ్రునివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ నాయకులు దామెర సత్యం బోలుమల్ల సదానందం, కోడి పరమేశ్, తాళ్ల దిలీప్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామము లో బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ, వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించరు. ఇట్టి కార్యక్రమం లో గంగాధర అంజయ్య, కన్నం అనీల్ కుమార్, కన్నం నవీన్, గంగాధర లక్ష్మణ్, నేరెళ్ల మునిందర్ గౌడ్, గయిశెట్టి మహేం దర్, కన్నం శ్రావణ్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

**- నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబే ద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించా రు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటా నికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సిరిసిల్ల, వేముల వాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న ఆయా శాఖల ఉన్నతాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో భార తరత్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతి నీ పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత,గా,దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహాపరినిర్వాన్ దివస్ డిసెంబరు 6, 1956న ఢిల్లీలో మరణించిన డాక్టర్ అంబేద్కర్ యొక్క శాశ్వతమైన వారసత్వాన్ని భారతీయ సమాజానికి ఆయన చేసిన ముఖ్యమైన సేవలను గౌరవింవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటూ నియంత పాలన చేస్తుంది

**- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు అప్రజాస్వామికం**

**సూర్య. ఇల్లంతకుంట**



ప్రజా పాలన అంటూనే నియంత పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పొత్తూరు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నాయకులను ప్రభుత్వం తప్పుడు కేసులు పెయిటించి, అక్రమంగా అరెస్టులు చేయిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు తప్ప చేతలు చూపించడం లేదని, తెలంగాణ లో ఎక్కడ చూసినా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో...నిర్బంధం నడుస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిoచి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలకు అక్రమ కేసులు, అరెస్టులు కొత్తకాదని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం ఆగదని, మరింత ఉదృతం చేసేందుకు వెనకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్నం శ్రీనివాస్, ర్యాగటీ రమేష్,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు శేఖర్ నాయకులు బండారి మహేష్,పట్నం మహేందర్, గుంటి మధు, కర్ణాకర్, ర్యాగాటీ మహేందర్, తోడేటి సతీష్, దయ్యాల మల్లేశం, రాజయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి ఆనందరెడ్డి కుటుంబానికి మాజీ విఫ్ పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల పట్ట ణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షు డు చిట్టిఆనంద రెడ్డి తల్లి మృతిచెందగా శుక్రవారం దహన సంస్కారంలో మానకొండూరు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ విప్,ఆరెపల్లి మోహన్ పాల్గొని ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, నియోజ కవర్గ ప్రతినిధి పసుల వెంకటి,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు తడకపెల్లి భూమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల కేంద్రంలోని మాల సంఘము ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల తిరుపతి, బంద్ర గంగాధర్, దేవి రవీందర్, దేవి అనిల్ కుమార్, శ్రీనివాస్ రాజలింగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన మల్లయ్య మృతదేహం...

## - ఆదివారం జరిగిన ఎన్కౌంటర్‌లో మృతి - ఆరు రోజులకు స్వగ్రామానికి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ ఒకటవ తేదీన ఆదివారం ఉదయం ములుగు జిల్లా ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు ఎగులపు మల్లయ్య అలియాస్ మధు మృతదేహాన్ని ఐదు రోజుల తర్వాత పోలీసులు బంధువులకు అప్పగించారు. శుక్రవారం సాయంత్రం మృతుడి స్వగ్రామం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి తీసుకువచ్చారు. డిసెంబర్ 2 నుండి 8 వరకు పి ఎల్ జి ఏ వారోత్సవాలు నిర్వహించేందుకు మావోయిస్టులు పిలుపునివ్వడంతో అప్రమత్తమైన పోలీసులు అటవీ ప్రాంతంలో జల్లెడ పడుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం యాంటీ నక్సల్ టీం, గ్రేహౌండ్స్ బలగాలు ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలో కూంబిగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టులు పోలీసుల మధ్య జరిగిన ఎదుర్కాల్పులలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఎన్కౌంటర్లో మావోయిస్టు కీలక నేత ఇల్లందు నర్సంపేట ఏరియా కార్యదర్శి బద్రు అలియా కరుసం మంగు, పాపన్న, డి వి సీఎం ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు, ఏసి ఎం ముసాకి దేవాక్ అలియాస్ కరుణాకర్, జమున జై సింగ్ కిషోర్ కామేష్ లు మరణించారు. ఎన్కౌంటర్‌పై అనుమానాలు ఉన్నట్లు ప్రజా సంఘాల నేతలు, మల్లయ్య భార్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అన్నంలో విష ప్రయోగం జరిగినట్లు, శరీరంపై గాయాలు



ఉన్నట్లు ఆ పిటిషన్‌లో ఉంది. చనిపోయిన ఏడుగురు మావోయిస్టు మృతదేహాలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శవపరీక్షలు నిర్వహించాలని ఎన్కౌంటర్ పై సెట్టింగ్ చర్చి ద్వారా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. దీంతో పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు మల్లయ్య మృతదేహాన్ని విచారణ అయ్యేవరకు భద్రపరచాలని మిగతా వారి మృతదేహాలని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేయగా మల్లయ్య మృతదేహాన్ని పోలీసుల శుక్రవారం వరకు మార్చురీలో ఉంచారు. శుక్రవారం హైకోర్టులో జరిగిన విచారణలో పోస్టుమార్టం నివేదిక రాకముందే జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని పిటీషనర్ కోరడాన్ని తప్పు పట్టింది. రెండవసారి బంధువుల సమక్షంలో పోస్టుమార్టం చేయడానికి అనుమతించలేమని చెప్పింది. మల్లయ్య మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించాలని పోలీసులకు ఉత్తర్వులు జారీ



చేసింది. దీంతో శుక్రవారం భారీ బందో బస్తు నడుమ మల్లయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

**- మూడు దశాబ్దాలుగా ఉద్యమ ప్రస్థానం..**

పెద్దపల్లి జిల్లా పాల కుర్తి మండలం రానా పూర్ గ్రామానికి చెంది న ఏ గోలపు గట్టయ్య వెంకటమ్మలకు ఆరుగురు సంతానం. ఇందులో నలుగురు కుమారులు ఇద్దరు కూతుళ్లు. మల్లయ్య(47) నాలుగోవాడు ఊరిలోనే ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకున్నాడు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 17వ ఏటనే అడవి బాట పట్టారు. అప్పటినుండి మూడు దశాబ్దాలు పైగా ఉద్యమంలోనే ఉన్నారు. మావోయిస్టు కీలక నేతలలో ఒకరయ్యారు. తన తల్లిదండ్రులు మరణి ంచినప్పుడు కూడా మల్లయ్య కడచూపుకు రాలే దని, ఇప్పుడు ఇలా మిగతాజీవిగా మల్లయ్యను చూస్తామని అనుకోలేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

**- 9న తెలంగాణ బందుకు మావోయిస్టుల పిలుపు..**

ములుగు జిల్లా ఎటూరు నాగారం అడవుల్లో ఆదివారం జరిగిన ఎన్కౌంటర్ నిరసనగా ఈ నెల 9న తెలంగాణ వ్యాప్తంగా మావోయిస్టు రాష్ట్ర కమిటీ బందుకు పిలుపునిచ్చారు.

## రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టును సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టును ఎన్టీపీసీ లిమిటెడ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) రవీంద్ర కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాజెక్ట్ లోని కోల్ భవన్ ను ఆయన ప్రారంభించారు. 40 సంవత్సరాల రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ చరిత్రను వివరించే హెరిటేజ్ సెంటర్ ఆఫ్ రామగుండం, తెలంగాణాను కూడా ప్రారంభించారు. తదుపరి యంగ్ ఎగ్జిక్యూటివ్స్, యూనియన్స్,అసోసియేషన్స్ ప్రతినిధులతో ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సంస్థ సాధించిన విజయాలు, ఏఐ వినియోగం యొక్క ప్రాముఖ్యత పై సుదీర్ఘంగా చర్చించారు. డైరెక్టర్ వెంట రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(సౌత్) కేదార్ రంజన్ పాండు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏకే.మనోహర్, దక్షిణ ప్రాంతానికి చెందిన ఇతర ప్రముఖులు, పలువురు జిఎంలు ఉన్నారు.

## భారతరత్న బిఆర్ అంబేద్కర్ ఘన నివాళులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కోనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కులేరి చంద్రయ్య, కొలనూర్‌లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, వెంకట్రావుపేట లో బీస్పీ మండల అధ్యక్షుడు దేవదాస్,కొండాపూర్‌లో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు లైబ్రరీలో ప్రజాసంఘాల నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఇస్తారి ప్రవీణ్,మాజీ సర్పంచ్ గొట్టిపర్తి రాంచంద్రం గౌడ్,వీరవేని తిరుపతి యాదవ్,కమలాకర్,తుమ్మల స్వామి,మంగళపల్లి శంకర్,దీపక్, లింబయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం సభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది. కిషోర్ బాలికల, తల్లులు, పిల్లల యొక్క పోషణ, ఆరోగ్య స్థాయినీ ఎలా మెరుగు పర్చుకోవాలలో తెలుపడం జరిగింది. కిషోర్ బాలికల్లో రక్తహీనత లోప పోషణ లేకుండా చుసుకోవాలని సరైన పోషక ఆహారం తీసుకోవాలని నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలు కనుక పోషణ లోపం లేకుండా చూసుకోవాలి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నప్రాసన మరియు అక్షరా భ్యాసం, బరువు తక్కువ పిల్లలకు మరియు లోపాపోషణ పిల్లలకు మెడికల్ ఆఫీసర్ మెడికల్ అసెస్మెమెంట్, పరీక్షలు, చెకప్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పల్లె దావఖన డాక్టర్ జువేరియా, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రణిత, చైల్డ్ హెల్ప్ లైన్ టీం మెంబెర్ సాయి, అంగన్వాడీ టీచర్ అరుంధతి, తల్లులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

**సూర్య గంగాధర**



వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ CEIR టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించినట్లు గంగాధర సబ్ -ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి నరేందర్ రెడ్డి తెలిపారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన కట్కూరి నరేష్ తన OPPO A3 మొబైల్ ఫోనును సెప్టెంబర్ 18న పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశామన్నారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం గంగాధర పోలీ సులకు చేరిందన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి పోలీస్ స్టేషన్‌లో అందచేసినట్లు తెలిపారు.

## నేటి నుండి శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శనివారం నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవరాత్రుల్లో గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనము, సహస్ర నామార్చన, మంగళ హారతి, మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు తొమ్మిది రోజులపాటు నిర్వహించబడతాయి. షష్టి తిథి నుండి పౌర్ణమి తిథి, 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించబడే ఈ నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. దూర్వాస మహర్షి అంబరీసునికి ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారములు స్వీకరించారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతారము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడి లో శ్రీ సాయినాథునిగా అవతరించి జనులకు సుఖ సంపదలను ప్రసాదిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

## యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలుగుజాడల్లో యువత నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజ్, గ్రంథపాలకులు మాధవి, సిబ్బంది సాయిబాబా, మహేష్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ దళిత నాయకులమైన మమ్మల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు

**- జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ దళిత నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజుననే మాపై దాడులకు దిగుతున్నారని,మేము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు సోషల్ మీడియా ద్వారా మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఒక కాంగ్రెస్ నాయకుడు రాత్రి ఫోన్ చేసుకుంటూ మా కార్యకర్తలను మా వెంట తిరగవద్దు అంటూ బెదిరిస్తున్నారని,ఎన్ని పార్టీలు మారి ఎక్కడ ఉన్నారు అందరికీ తెలుసు,మీ అక్రమాల చిట్టా మా దగ్గర ఉందంటూ,సిరిసిల్ల,తంగళ్ళపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చేస్తున్నారో,ఏం జరుగుతుందో కేకే మహేందర్ రెడ్డి తెలుసుకోవాలని,జైలుకు పంపిస్తామని అంటున్నారు ఒక్కసారి పంపించు దళితుల ప్రతాపం చూపిస్తాం,మా కేటీఆర్ బూతుల సంస్కృతి నేర్పలే మా నాయకుడు సంస్కారం నేర్పిండు ప్రజల ద్వారా గెలిచినం ప్రజలకు అండగా ఉంటాం,రెండు మూడు రోజులలో మేము రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు,కేంద్ర ఎస్సీ కమిషన్ కు మీపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు,సిలువేరి చిరంజీవి,గుండు ప్రేమ్ కుమార్,కుర్మ రాజు, శవానపెల్లి బాలయ్య,అమర్ రావ్,నవీన్ రెడ్డి,ఎల్లయ్య,తిరుపతి, జీవన్, భరత్, తిరుపతి, శ్రీధర్,అఫ్రోజ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గంభీరావుపేట మండలం గోరంటాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.